# అంతిమ సందేశము

ఏ చరణములవద్ద నన్ను నేను సమర్పించుకున్నానో, వారు లేకుండా జీవితములోని ఒక్కొక్క క్షణము కొండంతబరువుతో అతిభారంగా సాగుతోంది. మొదటిసారి నేను ఎప్పుడు ఆయనవద్దకు పెళ్ళానో ఆ రోజు మొదటి పాఠము ఏమిటంటే – పీడింపబడుతున్న మానవుల సేవ మరియు దేవసంస్కృతియొక్క పునరభ్యుదయము అందువల్ల నన్ను నేను ఈ పనిలోనే సంలగ్నంచేసుకున్నాను. ఇది చాలా పెద్ద బాధతో కూడిన బాధ్యత – మహాప్రయాణానికి ముందుగా పరమపూజ్య గురుదేవుల ఆజ్ఞ ఏమనగా మనవద్దనున్న పిల్లలవేలు పట్టుకుని మిషన్ కార్యక్రమాలల్లో వాళ్ళని సాఫల్యముతో ముందుకు నడిపించవలెను వీరే ఇకముందు ఈ మిషన్ యొక్క కార్యక్రమాలకు బాధ్యతవహించాలి. గడచిన నాలుగు సంవత్సరములలో మిషన్ ఏ సాఫల్యముతో ముందుకు నడచిందో అది అందరికీ కళ్ళకు కట్టినట్టుగా దృష్టిగోచరముగానున్నది, అది నాకు కూడా కనిపిస్తోంది. ముందు ముందు భవష్యత్తు ఎంత ఉజ్వలంగా ఉంటుందంటే అది కల్పనాతీతముగాను, చమత్కారముగాను ఇంటుంది. దీనికొరకు అవసరమైన పురుషార్థముకొరకు మన పిల్లలు సంపూర్ణముగా శిక్షణ పొందినారు.

ఈ శరీరము నడిపించుట కఠినముగా నున్న ది. ఆయనపెళ్ళినవద్దనుండి ఇప్పటివరకు ఒక్క క్షణముకూడా నా కన్నులముందునుండి పక్కకు జరగలేదు. ఘనీభవించిన బాధ నా కన్నీళ్ళను ఆపలేకపోతున్నది, అందుకని నేను విరాట్పురుషుని వద్దకు చేరుట తప్పనిసరి అయినది. నేను స్వజనులనుండి దూరమవుతున్నాను అని భావించద్దు. పరమపూజ్య గురుదేవుల సూక్ష్మ మరియు కారణసత్తాలో విలీనమయి మేము మా అత్మీయ కుటింబీకులకు అధికమైన ప్రేమను పంచుతాము, వారి సుఖములకు అవసరాలకు అధిక సహాయాన్ని అందించగలము.

ఇక మా కార్యభారము సారథికి అప్పగించాము. దుష్ప్రవృత్తుల మాహాభారత సమరాన్ని కర్తవ్యనిష్ఠకల్గిన పిల్లల్లు పూర్తిచేస్తారు. అన్ని కార్యకలాపములు అనుకున్నదానికంటే ముందే సంపన్నమగుటేకాక విశ్వములోని ఆరురకాల అరబ్ల చింతనను, జీవనము, వ్యవహారము, దృష్టికోణములలో మార్పును మరియు మానవీయ సంవేదనల రక్షణకు అధిక తత్పరతతో కార్యక్రమాలు జరుగుతాయి.

పృథ్విపై స్వర్గావతరణ మరియు మనుష్యులలో దేవత్వము స్పష్టముగా ఉదయించే సమయము దృష్టిగోచరమయేవరకు మేము వేచిఉండలేము.

– మాతా భగవతీదేవీ శర్మ.

# అంతిమ సందేశము

ఎనభైసంవత్సరముల సుధీర్ఘ జీవన ప్రయాణము పూర్తి అయినది. ఈ సమయములో పరమాత్మను ప్రతిక్షణము హృదయము మరియు అంతఃకరణలలో ప్రతిష్ఠించుకుని ఒక్కొక్క క్షణాన్ని పూర్తిగా వినియోగించుకున్నాను. శరీరము ఇక విద్రోహకరముగానున్న ది, అయినా ఇంకొంతకాలము లాగవచ్చు కానీ ఏ కార్యమునైతే పరోక్షమార్గదర్శక సత్తామాకు అప్పగించిందో, అది సూక్ష్మ మరియు కారణ శరీరములలో మాత్రమే సాధ్యము, సంపన్నము అవుతుంది. ఈ పరిస్థితిలో శిధిలమయ్యే శరీరము పై మోహము కల్గియుండుట ఔచిత్యము కాదు.

జ్యోతి ఆరిపోయినది, అని కూడా భావించరాదు. జీవితములో ఇప్పటివరకు ఈ స్థూలశరీరము ఎంత పనిచేసిందో దానికి వందరెట్లు సూక్ష్మ అంతఃకరణతో సాధ్యమవుతుంది. విరాట్ లక్ష్యము మన ముందు ఉంది. ప్రపంచములోని ఆరురకముల అరబ్ మనుషుల అంతఃచేతనను ప్రభావముచేయుటయు, ప్రేరేపింపచేయుటయు , వారిలో ఆధ్యాత్మిక ప్రకాశమును, బ్రహ్మవర్చస్సును జాగృతము చేయుటయు పరాశక్తివలన మాత్రమే సంభవము. ఏ పరిజనులనైతే మేము మమత అనే సూత్రముతో బంధించి ఒక పరివారముగా ఉంచామో అ పరివారము ఇప్పుడు విస్తృతరూపాన్ని ధరించింది, వీరంతా వారి స్థూలదృష్టితో మా శరీరాన్ని చూడలేకపోవచ్చు, కాని మేము ఈ శతాబ్దపు అంతమువరకు మరియు సూక్ష్మశరీరము కారణస్థాయిని చేరేవరకు శాంతికుంజ్ పరిసరములను మరియు ప్రత్యేక పరిజనుల అంతఃకరణములలోను స్థాపితమై ఉండి మా పిల్లలలో నవజీవనాన్ని, ఉత్సాహాన్ని నింపుతామని మీ అందరికీ విశ్వాసాన్ని కల్గిస్తున్నాము. మేము ఉపస్థితిలో ఉన్నప్పుడు వాళ్ళ సమస్యలకు ఎలా సమాధానము లభించిందో ఇకముందుకూడా అలానే వారికి సమాధానము లభిస్తుంది. మనమధ్య ఉన్న సంబంధము మరింత బలపడుతుంది, ఎందుకంటే మేము

దూరమగుటకు మిమ్మల్ని కలవలేదు. మమ్మల్ని ఒక్క క్షణముకూడా మరచుట ఆత్మీయ పరిజనులు కష్టమగును.
బ్రహ్మకమలము వలె మేము వికసించాము. కానీ దాని శోభా మరియు సుగంధము యొక్క విస్తారము వలన ఇలాంటి అగణితమైన బ్రహ్మబీజపు – దేవమానవులు ఉత్పన్నమవుతున్నారు, వీరు వికసించి మొత్తము సంస్కృతీ సరోవరమును సౌందర్యముతో నింపుతూ మానవులను ఆనందింపచేస్తారు.

బ్రహ్మనిష్ఠ కల్గిన ఆత్మల ఉత్పాదన ద్వారా ప్రశిక్షణ మరియు యుగనిర్మాణ వంటి గొప్ప కార్యక్రమములలో వీరి నియోజనము ఎక్కువగా ఉంటుంది. ఈ కార్యక్రమమును మా ఉత్తరాధికారులు నిర్వహించాలి. శక్తి మా పనిని చేస్తుంది అంతేకాక ప్రచండ శక్తి ప్రవాహము అగణితమైన దేవాత్మలను ఈ మిషన్ తో జోడింపబడుతుంది. వారికి సంరక్షణ, స్నేహమును ఇచ్చుట, వారిని మలచుట – తీర్చిదిద్దుట వంటి కార్యక్రమములు మాతాజీ సంపన్నము చేసెదరు. మేము సత్యయుగమును మరల తీసికువచ్చుటకు చేసే సరంజామాను సిద్ధము చేయుటలో మునిగెదము. మేము కొత్త యుగము కొరకు ఏ సంకల్పములు చేసామో అవన్నీ సాకారమయితీరుతాయి. ఈ నిమిత్తమే కాయ పింజరముయొక్క సీమిత పరిధిని వదిలి విరాట్ ఘనీభూతమైన ప్రాణఊర్జా రూపములో విస్తృతమగుటకు వెళ్ళుచునాము.

దేవ సముదాయము యొక్క పరిజనులందరికీ నా కోటి – కోటీ ఆసీర్వాదములు, ఆత్మిక ప్రగతిమార్గములో ముందుకు వెళ్ళేందుకు అగణితమైన శుభకామనలు.

**– శ్రీరామశర్మ ఆచార్య**